
శ్రీ దక్షిణామూర్తయేనమః.

సీతారామస్వామిశతకము.



ఇది

నరసింగపాలెం వాస్తవ్యులు

భల్లం పాలర్ రాజుగారిచే

రచింపబడి

ఆగిరిపల్లి కాపురస్థుల[illegible]

పొన్నం చలమయ్య[illegible]

ధనసహాయమువలన

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె.

1929

కృతిపతి ప్రశంస

ఉ॥ శ్రీరమణీవిభుండు సురసేవ్యపదాబ్జుడు భక్తవత్సలుం
డారఘువంశసాగరశశాంకుడు మానిజనావనప్రియో
ద్ధారక రాముడుం సుగుణధాముడు కీర్తివిలాససోముడుం
భూరిసుఖైకసంపదల బ్రోచును చల్మయచౌదరీమణిన్.

సీ॥ వరధర్మ పౌన్నము వంశాబ్ధిచంద్రుడై యాగిరిపల్లియం దలరుచున్న
డాత్మనీశారాము నతిభక్తివినుతించి సత్యవర్తనమును జరుపుచున్న
డనయంబు నతిథుల కన్నప్రదాతయై పుణ్యకర్మఫలంబు పొందుచున్న
డార్యానుకూల సత్కార్యనిర్వాహియై చిరతరకీర్తి విశేషు డెన్న

గీ॥ దట్టి పులిగొట్లగోత్రుడు డఖండకీర్తి
వర్తనుడు పుణ్యకర్మప్రవర్తనుండు
భవ్యశ్రీరామచరణాబ్జభక్తివరుడు
చలమయాఖ్యుడు నను గాంచి పలికె నిట్లు.

కం॥ సీతారామస్వామికి
నాతతకృతిశతక మొకటి నార్యులు మెచ్చన్
నీతియు భక్తియుతంబుగ
చేతోమోదంబుగా రచించు సుధీరా.

గీ॥ స్వామికృప గుడినికట్టించి స్వామినచట
నిల్పితిని కృతిరచించుము నిలయమైన
పురము దేవునిపేరు నింపులుచెలంగ
దైవకృతి బుధులకెల్ల సంతసముగా దె.

కం॥ అని తాంబూలము పెట్టిన
గొని సంతసమంది కృతినిగూర్చితి భక్తిన్
వినినన్ జదివిన జనులకు
మును జేసిన దోషహరము మోక్షప్రదమున్.

చల్లయచౌదరివంశవర్ణన.

శ్రీశుభవైభవ సిరిసంపదలను యాగిరిపల్లియందున కీర్తిగాంచి
కమ్మకులోద్భవు లిమ్మహీసురభక్తి సంధాన హృదయులై సంతసిల్లిరి
వారిలో పొన్నమువంశాబ్ధిచంద్రుడు చలమయ్యాచౌదరి సజ్జనుండు
యామహాత్మునిభార్య యక్కమ్మసద్గుణి పతిహితవర్తనల్ వరపుచుండు

గీ॥ వారలిరువురు పుత్రు లవ్వారి ధర్మ
కీర్తులందిరి వీరయ్య వార్తకెక్క
భార్యమహాలక్ష్మమాంబ సత్కార్యవర్తి
ధరపకీరయ్యచౌదరి ధార్మికుండు
లక్ష్మిదేవమ్మ భర్తయై రహిని వెలసె. 6

మ॥ ధరణిన్ వీరయచౌదరీంద్రుడు మహాధర్మాత్ముడై విప్రులన్
గురులన్ పండితమాన్యులందరు ప్రియుండై కోర్కులీ వెసందీర్చి యుక్
సిరతిన్ పుత్రులగాంచె ముచ్చటను బల్ నేర్పుల్ గుణాఢ్యుల్ సదా
పరమార్థక్రియలెల్లసల్పు వారిసత్ భక్తుల్ సధర్మాత్ములన్. 7

కం॥ వారిలో వెంకయచౌదరి
నూగుకు సతి ముక్కమాంబ సుగుణావతియున్
ధారుణి సతిపతు లిరువురు
నారయసత్కీర్తిగాంచి రందిరి శుభముల్. 8

కం॥ వరసయ్యచౌదరీమణి
పరమార్థక్రియలొనర్చి భక్తివహించెన్
తరుణీమణిరామమ్మను
పరిణయమును జెంది కీర్తిబడసెను పుడమిన్. 9

గరిమ శ్రీవేంకటేశ్వర కరుణబడసి
జననమొందియు చలమయ్య ఘనయశుండు
అవని కంతేటి శ్రీరాఘవయ్యపుత్రి
కనకమాంబకు భర్తయై గాంచె శుభము. 10

గీ॥ యామెగర్భమందు యనఘప్రవర్తన
పుత్రపుత్రికలను పుణ్యమతుల
గాంచియశమునందె ఘనుడు శ్రీచలమయ్య
నెన్నదరమె పూర్వపుణ్యమహిమ. 11

గీ॥ పుత్రికలమిన్న కోటమ్మ పుణ్యవతిని
సుగుణవర్తను డాలూరు సుబ్బయాఖ్య
నకు వివాహంబుకొనరించి నయముగాంచె
చలమయాఖ్యుని పుణ్యంబు పలుకవశమె. 12

గీ॥ చిన్నపుత్రిక కాంతమ్మ శ్రీవిలాసి
వంకినేని పెదచ్చయ్య వైభవునకు
భార్యయై భక్తినడుపగ పరిణయంబు
జేసి చలమయ్యపుణ్య విశేషుడయ్యె. 13

గీ॥ ఇగ చలమయ్యకుమారగ[illegible]
[illegible] సీతారామ
య్యరహి రాజయసోదరి
సురవడిజనియించి సాహసోన్నతులయ్యె. 14

సీ॥ అందుసీతారామయాఖ్యుడు లక్ష్మమ్మభర్తయై సత్కీర్తిబడసిధర్మ
వర్తనంబునుసల్పి వరపుత్రి వెంకట సుబ్బమ్మయను గుణవతినిగాంచె
రహిని శ్రీవెంకటరామయాఖ్యునిగాంచి పతిసతులానందభరితులైరి
రాజయ్యసోదరి రమ్య వెంకటనరస మాంబకు భర్తయై యలరుచుండి
నన్య వెంకటనూర్య నారాయణాఖ్యుని గాంచి సద్వర్తన కర్తయయ్యె

గీ॥ సకలసిరిసంపదలగల్గి సౌఖ్యమబ్బ
సత్యమును ధర్మవర్తనల్ జరుపుచుండ
పౌత్రముకులాబ్ధిచంద్రులు పుణ్యపరులు
ధరణివర్థిల్లు నాచంద్రతారకముగ॥ 15

సీ॥ అతిథిజనాళికి నన్నంబుపెట్టించు నార్యులయెడ భక్తినలవరించు
పండితకవులకు బ్రాహ్మణోత్తములకు సత్కారమొనరించి సంతసించు

బంధుమిత్రులకును బహువిధభోజన మర్యాదలొసరించి మసలుచుండు
శ్రీరామచరణాబ్జ చింతనానందాత్మ భరితుడై సద్భక్తివరపుచుండు

గీ: గర్వ మొందక వర సహకారియగుచు
శాంతవర్తనమొలగును చల్మయాఖ్యు
నెన్నదరమౌనె యేకవి మిన్నకైన
విమలపులిగొట్ల గోత్రపవిత్రుడవని॥ 16

సీ॥ చలమయాఖ్యుని సద్భార్య లక్ష్మినాసుగుణ
తనదుగృహకార్య భారయ్యు కనకమాంబ
బంధుమిత్రార్థి జనులకు బహువిధములు
సంటకమొనర్చిబెట్టితా వయసుగనిచె॥ 17

సీ॥ కోటిసీతారామ కోవెలగట్టించి యుంచిస్వామిని ప్రతిష్ఠించి భక్తి ప్రాక
గోసినిత్యనైవేద్యమునకు భూమినొసంగి పరమార్థమును గాంచి వరత
ముఖమును ప్రతిష్ఠించి ఘనవేంకటేశ్వరు సేవించి కోటగా సేవజేసి
వనము ప్రతిష్ఠించి వనజంతువులకెల్ల నిలువనీడ నొసర్చి ...ముపిడి...

గీ॥ సకలపరమార్థములుగొన్న సజ్జనుండు
కృతినిగాంచిన స్థిరపుణ్య కీర్తిపరుడు
చల్మయాఖ్యుడు సద్బుద్ధి సకలవిభవ
సంతతానంద భరితుడై శాశ్వతముగ. 18

శ్రీమద్దక్షిణామూర్తయేనమః.

సీ తా రా మ స్వా మి శ త క ము.

1 శ్రీరమ్యంబగు రూపసద్గుణములన్ జెల్వొందు భూకాంత శృం
గారానంద మనఃప్రియుండ బుధసత్కాంక్షాప్రధాన బల్
శ్రీర స్వాంత త్రిలోకపాలకనుమా దేవాళ్ళను బ్రోవ వి
స్తారం బొగిరిపల్లివాస వరసీతారామ సద్బ్రహ్మమా॥

2 సురలన్ నరాసురబ్రోవనెంచి బుడమిన్ సూర్యాన్వయంబందు సం
బరశక్తిప్పుట్టి సనా సద్భక్తుల నడిపి సర్వంబుసంతృప్తింపి కే
సరి తేజంబున శ్రీరగాంచితివి కౌసల్యాతనూజుండ శ్రీ
వసతి శ్రీయొగిరిపల్లివాస రఘురామా తారకబ్రహ్మమా।

3 వినుతబ్రహ్మాదినుతా త్రికీర్తిసహా వేదాంత వేద్యా ప్రమా
కలుషాత్ముల సంఘనాశంగ స్ఫుట ప్రతాప రఘువంశ మహా
చలము ప్రమోదహృదయా శాంతాత్మ సద్భక్తలో
కము శ్రీయొగిరిపల్లివాస రఘురామా తారకబ్రహ్మమా।

4 సర్వస్వంబెడబాసి శీఘ్రము మదిన్ దీనుల్ సభక్తిన్ నినున్
ధ్యానింపన్ మితిలేని సౌఖ్యసంపదవిన్ ధైర్యంబు నైశ్వర్యమున్
పూనంజేతువు సుస్థిరంబోవు పూర్ణప్రియానంద స్వ
స్థానా యొగిరిపల్లివాస వరసీతారామ సద్బ్రహ్మమా॥

5 మొదటన్ కౌసికయజ్ఞరక్షకుడవై మోదంబుతో శాపమో
చనమింపొందగ నహల్యబ్రోచి సతితో సయోధ్యాగమనన్ పూన్పు ప్రే
మదక్కొర్పన్ శివచాపమున్ విరచి సన్మానిన్ సతిన్ గొన్న స
న్మృదుమా యొగిరిపల్లివాస రఘురామా తారకబ్రహ్మమా॥

6 సగుణుండంచు ననేకప్పువురున్ నినుబుధుల్ సాక్షాత్పరబ్రహ్మమీ
జగతిన్ పుట్టినటంచు మౌనివరులున్ సామాన్య విద్వాంసు ప్రే
తగవుల్ దీర్పగవ్రాసజాలుదురె మీతత్త్వం బగమ్యంబు ప్రే
మగుణాత్మా గిరిపల్లివాస రఘురామా తారకబ్రహ్మమా॥

ధరణీజాతను పెండ్లియాడి రహినీదర్పంబెలర్పంగ భీ
కరుడౌ భార్గవరామునిన్ గెలిచి బల్ గాంభీర్య తేజప్రభా
కరుడై రాముడనంగ సర్వదిశలన్ గన్పట్టెనీకీర్తి ము
మ్మరమై యాగిరిపల్లివాస రఘురామా తారకబ్రహ్మమా॥

8 మహాసేంద్రావళి యక్షకిన్నర సురల్ మానుష్యులున్ గాంచుచున్
నానాకష్టములన్ దొలంగగ దురన్యాయైకశత్రుండౌ రావణున్
బాణజ్వాలలువేసి చంపితివహో భక్తౌఘకల్పద్రుమా
స్థానం బాగిరిపల్లి నీకు వరసీతారామ సద్బ్రహ్మమా॥

9 తప్పొప్పుల్ గనిపెట్టలేకను మహాదర్పంబుతో వాలి బల్
త్రిప్పుల్ బెట్టుచు వెంబడించి ననుజున్ దేశంబులన్ ద్రొక్కులన్
ద్రిప్పన్ భానుజు బ్రోచి యింద్రసుతునిన్ ద్రుంపంగ మునుల్ మెచ్చనీ
దర్పంబాగిరిపల్లివాస వరసీతారామ సద్బ్రహ్మమా॥

10 దుర్మార్గుండగు కాకిపోతు గినుకన్ దామ్రుక్కియున్ జేయు నా
దుర్మార్గున్ బరిమార్చ నెంచి తృణమున్ ద్రుంపంగ బ్రహ్మాస్త్రమై
నిర్మూలంబుగ జేసెనంట బడి దానిన్ వేడ రక్షించె నీ
ధర్మం బాగిరిపల్లివాస వరసీతారామ సద్బ్రహ్మమా॥

11 సిరాశన్ మది కోరికోరి గుహుడున్ నీయందు సద్భక్తి శృం
గారం బొప్పెడు పాదముల్ గడుగ సత్కల్యాణ సౌఖ్యంబులొ
ప్పారం బ్రోచితివయ్య దేవనుత శ్రీ భక్తౌఘసమ్మోదసు
స్ఫారాత్మాగిరిపల్లివాసవర సీతారామ సద్బ్రహ్మమా॥

12 కాంతారంబుననున్న యాశబరి తా కత్రస్యమానంచు స
స్వాంతోచ్ఛిష్టములైన పండ్లనిడినన్ సంతోషివై గొన్న సు
స్వాంతార్థిజనపోషణా సుగుణకౌసల్యాతనూజాత సీ
సాంతాత్మాగిరి పల్లివాస వర సీతారామ సద్బ్రహ్మమా॥

13 మాసీంద్రావళితోడ కొన్నిదినముల్ మాన్యుండవై కానలో
శ్రీనారాయణ పుణ్యవర్తనకథల్ చిత్రంబు నాలించుచున్
నానా దీనజనాళిఁ బ్రోచిన దయాసంధానసంధానుత
స్థానాగ్రాగిరి పల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా ॥

14 నీరూపంబును జూచి శూర్పణఖయున్ నిన్గూడ వెంటాడినన్
సారాగ్రేసరు లక్ష్మణానుజునితో సానాతిముక్కున్ చెవుల్
ధీరస్వాంతుడకోయ బంచితి పరస్త్రీ వర్జితోద్వర్తనో
ద్ధారాత్మాగిరిపల్లివాసవర సీతారామ సద్బ్రహ్మమా ॥

15 మారీచుంకు పవిత్రగాత్రరుచులన్ మాయామృగాకారియై
దారాస్థానము నిన్ను దోడ్కొని చనన్ దోర్వీర్యబాణాహతిన్
వారాశిన్ బడజేసి సత్కృతిపథంబో వైరుల్ నుతింపన్ సురో
ద్ధారాత్మాగిరిపల్లి వాసవర సీతారామసద్బ్రహ్మమా ॥

16 సాధ్యాసాధ్యమెఱుంగజాలక పనుల్ సాధింపలేకన్ జనుం
డాద్యంతంబును లేని సౌఖ్యపదమున్ యావద్ధనుండైన సౌఖ్యం
బుద్యన్మోక్షపథంబుగా నడుపగా బోవా సకామాత్ముకున్
తధ్యంబా గిరిపల్లి వాసవర సీతారామసద్బ్రహ్మమా ॥

17 దుర్మార్గుండగు రావణాసురునితో దోర్బల పోరాడి తా
మర్మస్థానములన్ చలింప పడమిన్ మైజేర్చి నీభక్తి స
త్కర్ముండైన జటాయువున్ గని దయన్ కైవల్యమున్ జేర్చితో
ధర్మాత్మాగిరిపల్లిధామవర సీతారామ సద్బ్రహ్మమా ॥

18 నీనామంబు జపించి పూజలిడుచున్ నీయందు సద్భక్తి సం
ధానుండైన సమీరనందనుని విద్యాద్విశ్వరూపాంశమున్
పూనన్ శక్తియొసంగి బ్రోచిన మహాపుణ్యాత్మ సద్భక్తసం
తానాత్మాగిరిపల్లిధామ వర సీతారామ సద్బ్రహ్మమా ॥

సీతారామస్వామిశతకము

19/ వారాశిన్ గడు బాణకోణ శిఖ చేవంచించి బిందోపమా
కారంబందగ జేసినట్టి భుజ ప్రఖ్యాతిన్ మహాత్మ్యంబు పొ
ల్పారం బ్రహ్మకునైన గమ్యమగు నే బ్రహ్మేంద్రముఖ్యామరో
ద్ధారా త్మాగిరిపల్లిధామ వర సీతారామ సద్బ్రహ్మమా॥

20 కపిసైన్యంబులతోడ గూడికొని యుష్ గంభీరమౌ వారిధిన్
విపులంబొప్పగ గట్టునప్పు డుదితన్ విధ్యుక్త సత్కారమున్
కృపతో గన్గొని మోక్షమిచ్చి నదయోబ్ధిప్రస్తాకృతజ్ఞాత్మ శ్రీ
మహనీరాగిరిపల్లిధామ రఘురామా తారకబ్రహ్మమా

21 అనుజుండాప్తుడు కోర్కెవేడి సాకేతాధ్యక్షుండవు రక్షోవిభీ
షణుడన్నంగని నీతి చెల్లి మనకున్ సత్కార్యమౌనంచు సీ
తను శ్రీరాము నికప్పగింపుమనగన్ దన్నిన్ నినున్ జేర బ్రే
మను శ్రీయాగిరిపల్లిధామ రఘురామా తారకబ్రహ్మమా.

22 హితవుల్ జెప్పగ నన్నదన్ని సభలో సిద్ధ్యంగ సీపాదస
న్నుతుడై బ్రోవుమటన్న బ్రోచితివి నిన్నున్ వేడగా వాడు నీ
హితుడై రాజగుసోదరుండు నిపుడో హేమాంగ కో సర్వస
మ్మత శ్రీ యాగిరిపల్లిధామ రఘురామా తారకబ్రహ్మమా.

23 పురమున్ బాయు విభీషణున్ గదిరినన్ బ్రోవన్ నినున్ గోరి నీ
దరికిన్ జేరి నమస్కరింపగని యాప్తైత్వున్ పురాధ్యక్షునై
పరిపాలింపనొసర్చినట్టి జగతిప్రఖ్యాతి సంధానస
న్మరుతాత్మా గిరిపల్లిధామ రఘురామా తారకబ్రహ్మమా.

24 దనుజానీకమునన్ వధించితివి బల్ దర్పంబు గన్పర్చి స
ద్గుణ సన్మార్గజనుల్ నుతింపగ భువిన్ గోబ్రాహ్మణార్యౌఘమున్
మునిసంఘంబు సురల్ నరుల్ మనమునన్ మోదంబు సంధిల్లుచున్
మన శ్రీ యాగిరిపల్లిధామ రఘురామా తారకబ్రహ్మమా.

25 నీసామర్థ్యము రావణాసురునకుఁ నేర్పొప్పదెల్యం వేసఁ
దోసం బేర్పడకుండ దెల్పుమసి నిర్దోషాంగదుఁ బంపి ము
న్నా సామాది యుపాయసాధకుఁడవై యామ్మార్గమైకొన్న శా
స్త్రార్థా గిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా.

26 క్రామక్రోధములాది శత్రుసమితిన్ ఖండించి సద్భక్తి నీ
నామోచ్చారణ జేసినట్టి నిజనానాకర్మ ముక్తాత్మను
ద్ధామున్ జేసియు బ్రోచినట్టి మహిమాగ్రస్తూర్తి రక్షాగుణో
ద్ధామా త్యాగిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా.

26 పొన్నంవంశమునన్ జనించిన మహాభాగ్యాంబు చేకూర్పనే
స్సన్నోన్నతికిఁ బృథ్విపై నుతిఁ బొందు సౌభాగ్య సం
పన్నత్వంబునొసంగి బ్రోచిన పృథ్వీశ్వరాఖ్యాచ్యుతా నీ
దక్షంబా గిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా.

27 వారాసిన్ వెసగట్టి వానరసమూహారంబుతో లంకకున్
ధీరస్వాంతము తో స్త్రీహర్తన్ దైత్యనాథున్ గూల్చి నిం
పారన్ దేవవితానరక్షకుఁడవై యానందముం బొందు స
త్కారుణ్యా గిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా.

28 దీక్షల్ మానసమందు భక్తిరతినక్షీణ నిన్ను సేవింప స
న్మార్గంబొప్పఁగఁ బ్రోచి మోక్షపదసన్మార్గస్థులన్ జేసి బ్రి
హ్మానందంబు నొసంగినట్టి జగదాధ్యక్షా సురారాతికి సం
తానంబా గిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా.

29 పైత్యాధీశుని రావణాసురునిపై దండెత్తి శస్త్రాహతిన్
ప్రత్యేకంబుగ కుంభకర్ణ సుముఖప్రాబల్యముల్ గూల్చి ము
న్నత్యంతంబు మరాళి నెల్లపుడు నాత్మానందులన్ జేసి తో
ద్ధత్యా త్మాగిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా.

దేవేంద్రాద్యమరుల్ మునిప్రముఖులున్ దిక్పాలకానీక స
19 ద్భావంబుల్ వికసిల్ల శత్రుభయముం బాయం దురాత్ముం దశ
గ్రీవుం బట్టి శిరంబులం దునిమి సత్కీర్తిన్ భువిన్ గొన్న శ్రీ
దైవాగ్రాగిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా.

31 లంకాపట్టణమున్ విభీషణునకున్ రమ్యంబుగానిచ్చి ని
శ్శంకం సీతను గౌరవించి గొనియుం సాకేతముం జేరి బల్
బింకం బొప్పగ రాజ్యమేలిన మహాపృథ్వీశదోషాచరా
తంకాత్మాగిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా.

32. సుగ్రీవాంగద జాంబవంత హనుమచ్ఛూరుల్ సుషేణాది శౌ
ర్యాగ్రుల్ మోదము జెంద బ్రోచి యనుజుండార్యుండు సౌమిత్రియుం
జాగ్రత్కార్యులు కైకపుత్రకుని సూశత్రుఘ్నునం బ్రోచు స
ద్గ్రామాగిరిపల్లి ధామవర సీతారామ సద్బ్రహ్మమా॥

33. పాపంబుల్ పరిహారమొంద ప్రజలం బాలించి సౌఖ్యంబులుం
దాపుం జేరగ బ్రోచినట్టి వసుధాధ్యక్షా మరుద్రక్షని
రూపంబుల్ గుణవర్తనల్ పొగడియుం రూపింప గమ్యంబె గో
త్రాపాత్రాగిరిపల్లి ధామవర సీతారామసద్బ్రహ్మమా।

34. మాయామానుష రూపమెత్తి పుడమిం మాన్యంపు ధర్మంబులుం
శ్రేయంబొప్ప ఘటింపజేసి ప్రజకుం శ్రీసౌఖ్యముల్ నింపి దీ
ర్ఘాయుష్యంబు లొసంగి బ్రోచిన మహాసందాను సంధాన పా
త్రాయాత్మాగిరిపల్లి ధామవర సీతారామ సద్బ్రహ్మమా॥

35. నీలాభ్రోపమ సుందరాంగ విభవా నీరేజపత్రాంబకా
లాలిత్యంబగు పూర్ణచంద్రముఖ దుర్వారాఘ విధ్వంసకా
భూలోకోన్నతి శౌర్యవర్తన మహాపుణ్యా ప్రజానీక స
త్పాలాత్మాగిరిపల్లి ధామ వర సీతారామ సద్బ్రహ్మమా॥

36. నానాజంతు సమూహ రక్షకుడవై నానా దురాచారముల్
నానాదానవ పాపవర్తన వితానంబుల్ నివారించి స్వా
హాసీంద్రామర మానవప్రముఖ సన్మాన్య ప్రజాసౌఖ్య సం
ధానాత్మా గిరిపల్లి ధామ వర సీతారామ సద్బ్రహ్మమా॥

37. రామా కోసలదేశ పాలకుడవై రాజుల్ మునుల్ దేవతల్
కామంబుల్ ఫలసిద్ధి పొందునటులన్ కౌతూహలంబొప్పగన్
క్షేమంబుల్ గొన భూమి నేలిన మహా శీతాంశుకీర్తి ప్రభో
ద్ధామాత్మా గిరిపల్లి వాసవర సీతారామ సద్బ్రహ్మమా॥

38 రాగద్వేష వివర్జితాత్మ నిరతుల్ రాజత్పరిజ్ఞాన సం
యోగీంద్రుల్ మననాదియోగములచే నూహింప నీరూప సం
యోగంబంది సుఖాతిరేకవడు మహాయోగాఖ్య నిద్రా మహా
ద్యోగీంద్రా గిరిపల్లి ధామ వరసీతారామ సద్బ్రహ్మమా॥

39 నీవున్ చెప్పు సద్ధర్మమార్గములు నీనేర్పొప్ప సత్కర్మముల్
దేవాధీశులు మెచ్చజూచి ప్రజలన్ దివ్యప్రబోధవ్య సం
భావాత్మజ్ఞులు చేసి బ్రోచెను సదాభద్రప్రదంబైన నీ
భానంబా గిరిపల్లి ధామ వరసీతారామ సద్బ్రహ్మమా॥

40 ధర్మార్థంబులు కామమోక్షపదముల్ తత్త్వార్థవిజ్ఞప్తి ని
ష్కర్మత్వంబు ప్రజాళికేర్పడగ నిష్కామ ప్రభుత్వంబునన్
దుర్మార్గస్థుల ద్రుంచినేలెను మహాదోర్వీర్యవర్యమై యొప్పు నీ
ధర్మంబా గిరిపల్లి ధామ వరసీతారామ సద్బ్రహ్మమా॥

41 దుర్మానుష్య మదాంధకారరిపులున్ దోషాచరుల్ దుర్గుణుల్
దుర్మాత్ముల్ దురితప్రవర్తన జడుల్ మాయాసుర ద్వేష దు
ష్కర్ముల్ నాశనమొందజేసి ప్రజలన్ కాపాడి రక్షించె నీ
ధర్మంబా గిరిపల్లి ధామ వరసీతారామ సద్బ్రహ్మమా॥

ధర్మంబున్ దగుసత్యవర్తనములన్ దాక్షిణ్య మింపొందు స
త్కర్మల్ జేసి పవిత్రులైన ప్రజలన్ సౌభాగ్యభోగంబులన్
నిర్మాలిన్య సుఖప్రమోదవితతిన్ నిర్దోషులన్ జేసె నీ
ధర్మంబాగిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా॥

43 సాత్వికంబును శాంతవర్తనములున్ సత్యంబు సద్ధర్మ సా
ధుత్వంబున్ గల సజ్జనోత్తముల సంతోషజ్ఞులన్ జేయ మో
క్షత్వంబొందె యనంతమోద భరసుస్వాంతంబునన్ గాంతు నీ
తత్వంబాగిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా॥

44 దక్షత్వంబువహించి సద్గురిపులన్ దైత్యావళిన్ గూల్చి నీ
శిక్షత్వంబున భూప్రజాళికసి సౌఖ్యముల్ నిల్పియున్
మోక్షజ్ఞానుల జేసి బ్రోచితివి జీమూతోపమానాంగ పా
త్రక్షేత్రాగిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా॥

45 రామా రాఘవ రాగదోష రహితా రాజీవనేత్రద్వయా
శ్రీమద్వైభవ భోగభాగ్య సహితా శీతాంశు సంకాశనా
ప్రేమన్ బూని సభక్తియుక్త మతిసేవన్ జేతు సన్నుతో
ద్దామాత్మాగిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా॥

46 శ్రీరామాబ్ధి నిబంధనా రఘుకులశ్రీ సాధుచంద్రోదయా
ధీరస్వాంతమదాంధ శత్రువధ యూఢాదిత్యతేజ సంరక్షకా
కారుణ్యామృతపూరభక్తజన సత్కారప్రదాకల్ప కో
ద్ధారాత్మాగిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా॥

47 మాహేంద్రాదావళి దేవతానికరముల్ మాన్యస్వభావోత్తముల్
నానాదానవపండితుల్ కపివరుల్ నాథుల్ బుధుల్ మెచ్చ స
న్మానసంబొప్ప శివప్రతిష్ఠ కృతసన్మానస్థుండవైనట్టి సు
స్థానాత్మాగిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా॥

48 రామాధీశ్వర నీపదంబులు మనోరంగంబునన్ నిల్పియున్
వేమారున్ నిను రామరామయనుచున్ వేమారుఁ బల్కనీ
నామోచ్చారణ మోక్షమిచ్చి ప్రజనానందాత్మునిఁ జేయు ను
ద్ధామాత్మా గిరిపల్లివాస వరసీతారామ సద్బ్రహ్మమా

49 ఘోరంబైన సముద్రపన్నగముఁ గాంచున్ నతిన్ పర్వతా
కారంబుల్ నశియింపజేయు నతిశోకాంతంబునై భూస్థలిన్
శ్రీరామ స్తవనమ్ము పాపకలుషస్త్రీపాళి సంపత్కరో
ద్ధారాత్మా గిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా ॥

50 సంసారార్ణవమగ్నులై మనమునన్ సాత్వికాన్ బట్టి జల్
హింసల్ జేయు దురాత్మ దైత్యవధునిన్ హింసించు లోకప్రజా
సంసర్గంబు మ్రోడి యోగి దయానాంద్రా మహాత్మ్యవ
ధ్వంసాత్మా గిరిపల్లి ధామవర సీతారామ సద్బ్రహ్మమా ॥

51 అన్యాయంబుగ బీదసాధులకు నానాయాసంబు గల్పించుదా
ర్జన్యంబుల్ నెరకొల్పునట్టి దనుజానీకంబులన్ ద్రుంచి స
త్పూన్యస్థాపన జేసి మించిన దయాపూర్ణా త్రిలోకేశ్వరా
ధన్యాత్మా గిరిపల్లి ధామవర సీతారామ సద్బ్రహ్మమా ।

52 దండంబంచు నమస్కరించిన మహాదాష్టాత్మునైనన్ దయా
త్మున్ నీవు యనుగ్రహించి ఘనసద్వాక్యంబుఁ గృపన్ బ్రోచి యా
ఖండైశ్వర్య మొసంగినట్టి జయప్రఖ్యాతా మహాశౌర్యయు
ద్దండాత్మా గిరిపల్లిధామవర సీతారామ సద్బ్రహ్మమా ॥

53 ఆర్యోక్తిన్ నిరతప్రవర్తన గుణాఢ్యత్వంబు చెల్మియ్యన
తాత్కార్యంబుల్ నెరవేర్చి నిన్నుమది నిత్యంబున్ నుతించన్ కృపా
ధుర్యాత్మున్ వెస బ్రోవుమయ్య పుడమిన్ దుర్వారగంభీరయా
దార్యాత్మా గిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా॥

మారుఁ గేరువినీలదేహరుచితో మాధుర్యమౌవాణితో
కారుణ్యామృత దృష్టి సుందరముతో కౌసల్యగర్భంబునన్
శ్రీరమ్యంబుగఁబుట్టి మానవులకున్ క్షేమంబు చేకూర్చితౌ
కారుణ్యాగిరిపల్లిధామవర సీతారామసద్బ్రహ్మమా॥

55 ఘోరాకారమదాంధ శత్రువనిలో గూలంగ పోరాడియున్
స్వారాజ్యాదిసురల్ నుతింపగ మునిస్వాంతుల్ వచశ్శుద్ధిసిం
పారన్ దీవనలిచ్చి మెచ్చ ప్రజనానందంబునన్ బ్రోచు యా
ధారాత్మాగిరిపల్లి ధామవర సీతారామసద్బ్రహ్మమా ॥

56 విద్యాధిక్యత సత్క్రియానిపుణతన్ విజ్ఞానసంపన్నతన్
సద్వ్యాపారఫలప్రదంబు ప్రతిసంస్కారంబులన్ పుణ్యముల్
ప్రద్యోతోపమతేజమిచ్చి ప్రజలన్ పాలించుటల్ చూడగా
తథ్యంబౌగిరిపల్లిధామవరసీతారామ సద్బ్రహ్మమా ॥

57 శ్రీరామాయని మంత్రరాజము మదిన్ శీతాద్రిసత్పుత్రి హృ
త్సారంబొప్ప జపించి శాశ్వతమహాసౌఖ్యంబులన్ గాంచె నీ
పేరున్ నెమ్మదిలో జపించితి నమున్ ప్రీతిన్ దగన్ బ్రోవు స
త్కారాత్మాగిరిపల్లిధామవర సీతారామ సద్బ్రహ్మమా ॥

58 వాల్మీకుండు నినున్ మనంబున మహావ్యాక్రోశతన్ నిత్యమున్
చెల్మిన్ నమ్మి జపించి సౌఖ్యపదమున్ చెందెన్ దయాసాంద్ర నీ
కల్మిన్ బల్మి వచింప గమ్యమగునే కౌసల్య సత్పుత్ర చిం
తల్మార్పాగిరిపల్లి ధామ వర సీతారామసద్బ్రహ్మమా ॥

59 నీనామంబుజపించి భక్తియుతుడై నీపూజలన్ జేసి వి
జ్ఞానాయుక్త మనస్కుడై యిహ పరానందాత్ముడై మోక్షసం
ధానుండయ్యెను నాంజనేయుడు దయాధర్మక్రియా భక్తసం
తానాత్మాగిరిపల్లి ధామ వర సీతారామ సద్బ్రహ్మమా॥

60 జంభారాతి ముఖామరాళికెపుడుం సౌఖ్యంబులం గూర్చుటం
దంభోపేత సమస్త దుర్మదమహాదైత్యావళిం గూల్చుటల్
శృంభత్ మానసతాపసేంద్రుల మనోచింతల్ నివారింపన్ స
త్యంబౌనాగిరిపల్లిధామవర సీతారామసద్బ్రహ్మమా ॥

61 ఆదిత్యాన్వయ వార్ధిచంద్ర సుగుణాద్యత్యామరానీకముం
మోదంబందగ బ్రోచి కీర్తిపరుల నిర్మూలంబుగా ద్రుంచి స
ద్వేదోక్తక్రియ లాచరించితి వహో విద్వాంససంస్తుత్య స
త్పాదాబ్జాగిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా ॥

62 శిక్షాపాత్రుల నెల్లబట్టి కఠినుం శిక్షించి యత్యంతమున్
రక్షాపాత్రజనాళి నెల్ల దయతో రక్షించియుం శ్రేష్ఠతో
సుక్షేత్రంబుగ భూమినేలిన మహాశూరుండ ధీరుండ వౌ
దాక్షిణ్యాగిరిపల్లిధామ వరసీతారామసద్బ్రహ్మమా.

63 శ్రీరామార్పణము స్తుటంచు మది సంకల్పంబు సద్భక్తి సిం
పారం దానము ధర్మకర్మములును సత్యాసందులై జేయు స
త్కార్యగుణ్యాత్ముల బ్రోచు సత్ప్ర సుగుణాకల్యాణసంధాన వి
స్తారాత్మాగిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా.

64 శ్రీరామాయణమున్ వినంగ కవిత తా చేపూసి గానంబు శృం
గారంబొప్పగ పాడి యొప్పి కవి నీకారుణ్యముం గాంచియుం
ధీరస్వాంతము నారదుండను గరిమం దివ్యాత్ముడయ్యెన్ సరో
ద్ధారాత్మాగిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా.

65 సంసారార్ణవమగ్నమొందిన ప్రజల్ సౌఖ్యంబులుం గాంచు నీ
సంసంగాత్మభజించి నిన్ను నిరతిం సత్కర్మముం జేసి ద్రో
హింసల్ జేయకయుండిరేని వసుధాధీశా సురద్వేషవి
ధ్వంసాత్మాగిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా.

ఈవుఁ దమ్ములు నేకభావనియుక్తులై యీరేడులోకంబులుం
బ్రోవఁ బాలనఁజేయఁబూని కృప సంపూర్ణప్రభావంబునం
దివ్యజ్ఞానులఁజేసి బ్రోచితి ప్రజఁ దిక్పాలకుల్ మెచ్చ నా
ద్యాభవాత్మా గిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా.

67 కన్యల్ గోవులు కాంచనాంబరములుం గౌరుల్ తురంగంబులుం
మాన్యక్షేత్రము లర్థసంచయము సన్మాన్యార్థిపాత్రాళికిం
పుణ్యంబంచు నొసంగి నిన్ను దలఁపం బుణ్యంబు సత్పుణ్యవా
ధన్యాత్మా గిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా.

68 నిన్నుం నమ్మి భజించిభక్తియుతుఁడై నీచెంతకుం జేరు యా
పన్నుండైన విభీషణాఖ్యుఁ దయతోఁ బ్రసన్నత్వదైవంబవై
మున్నుం బ్రోచిన నీకు నీదయకు నామోదంబునం బెట్టెదన్
దణ్ణం బాగిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా.

69 విన్నం నీచరితంబులెల్ల నియతిం నేమాను శ్రీరామయం
చన్నం దోషములెల్ల బాపి పరమానందాత్ములం జేసియా
పన్నాత్ముల్ మొఱబెట్ట బ్రోచిన దయావారాశికిం నీకు నే
దణ్ణంబాగిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా.

70 యెన్నోనోములు పుణ్యకర్మములచే నింపొంది నమ్మిక్ నినున్
గన్నన్ నీతండ్రి డెందముల సంకల్పంబు లీడేర్చి సం
పన్నత్వం బధిరాజ్యభారపరుఁడై పాలించు నీశక్తికిం
దణ్ణంబాగిరిపల్లిధామ వరసీతారామసద్బ్రహ్మమా.

71 మున్నున జేసిన కర్మకిల్బిషము నిర్మూలంబుగా బాపి స
త్పుణ్యంబైన పవిత్రపూర్వతనువుం పొందించి ప్రాణేశుడున్
మన్నింపంగ నహల్యబ్రోచిన మహాపద్మత్పాద విద్ధూళికిన్
దణ్ణంబాగిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా.

72 రామా రాఘవ దాసపోషణగుణా రాజీవనేత్రా సురా
భీమప్రౌఢిధనుర్ధరీశభుజ భూభృద్వర్గ సంసేవ్య సు
త్రామారాశ్రితకల్పభూజవరదా కారుణ్యవారాశి నీ
ద్ధామా త్మ్రగిరివల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా.

73 నీనామంబు జపించు దోషజనముల్ నిష్కల్మషాకారులౌ
నీనామంబు జపించుదాసజనముల్ [illegible] గాంచుటల్
నీనామంబు జపించువారౌ జనముల్ సిద్ధిన్మ్రులౌ మోక్షసం
తానాత్మ్ర [illegible] గిరివల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా.

74 శ్రీరామా [illegible] జయ శ్రీరామ [illegible]
కారాత్మ [illegible]
శ్రీరామా [illegible] దాశరథి నిన్ సేవింతు రక్షించుమా
[illegible] రాత్మ్ర [illegible] ధామ వరసీతారామ సద్బ్రహ్మమా.

75 [illegible] మహిమా [illegible]
[illegible] యీ [illegible] లోకంబులన్
[illegible] స్థాపించినావయ్య [illegible]
[illegible] గిరివల్లి ధామవర సీతారామ సద్బ్రహ్మమా!!

76 [illegible] కారుణ్యమున్ [illegible]
[illegible] దృంకిబల్
[illegible] ధర్మాత్ముల [illegible]
[illegible] గిరివల్లిధామవర సీతారామ సద్బ్రహ్మమా

77 నీపై భక్తి వహించి మూర్ఖుడయినన్ సిద్ధోష్ణ [illegible]
నీపై [illegible] సద్గుణులౌ భక్తులౌ
నీపాదాబ్జములన్ భజించి మదిలో నిన్ గాంచి మానాల్గ [illegible]
[illegible] గిరివల్లిధామవర సీతారామ సద్బ్రహ్మమా!!

చిత్తంబుల్ మనముల్ సుబుద్ధియును సంశీలం బహంకారమున్
పొత్తుల్ చేరెడు యింద్రియంబుల వశంబున్ శత్రువర్గంబునా
యత్తంబౌ త్రిగుణంబు నీమహిమలున్ నాసంశయంబౌ నీ
దత్తంబా గిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా॥

79 మత్తుల్ గాసకశేము దోషములు దుర్మార్గప్రచారంబులున్
చిత్తభ్రాంతిని సల్పు సేవకులు దుశ్శీలోత్కకృత్యంబులున్
…త్తిన్ జేయు కృతఘ్ను కార్యఫలముల్ న్యాయాని… నీ
దత్తంబా గిరిపల్లిధామవరసీతారామ సద్బ్రహ్మమా॥

80 మిత్తిన్ గొట్టి … క్షపరుల … మోదించి … బోధించు
… త్యాగన్నానమానసంబు కృపతో స్వామీ … బోవుమా
చిత్తభ్రాంతులనెల్ల … గాంచియుప్పుడే శ్రీరామ … మీ
దత్తంబా గిరి … ధామవర సీతారామ సద్బ్రహ్మమా

81 … బుల్ … దశేసి … …
ధ్యాన ద్వేషములన్ … ప్రఖ్యాతి … చుదా
ర్వాసంబుల్ పెడత్రోచి … సాంగత్యముల్ …
దాస్యంబా గిరిపల్లిధామవర సీతారామ సద్బ్రహ్మమా॥

౮౨ తాస్సైనన్ తన వెంటరాని భ్రమలున్ కంగారు గావించి …
వాసస్థానము జేర్చి సౌఖ్యపడనీక … కుం సంప్రాప్తమున్
జేసున్ భక్తిరతి ప్రమోదపరసంశీలాయతంబై నసి
దాస్యంబా గిరిపల్లిధామవర సీతారామ సద్బ్రహ్మమా॥

౮౩ భావంబందున నిన్ను శ్రద్ధనియతిన్ భక్తిన్ విలోకించుచున్
సేవింపన్ మితిలేని సౌఖ్యపడవుల్ జేకూర్చి భక్తాళికిన్
తావున్ నిల్పెయు బ్రోచుచుండిన మహా ధన్యప్రభావప్రభో
దైవంబా గిరిపల్లిధామవర సీతారామ సద్బ్రహ్మమా॥

84 ఆదిత్యాన్వయవార్ధి చంద్ర సుగుణాఢ్య నాసురేంద్రాదులన్
మోహాపాయ ప్రతిజేసి దుర్జనుల నిర్మూలంబుగా ద్రుంచి స
ద్వేదోక్త క్రియలాచరించి తి మహాభిఖ్యాంన సంస్తుత్య స
త్యాదార్ఢ్యాగిరిపల్లి ధామవర సీతారామసద్బ్రహ్మమా॥

85 శిక్షాపాత్రులనెబ్బట్టి గనిమన్ శిక్షించి యత్యంతమున్
రక్షాపాత్రజనాళినెల్ల దయతో రక్షించి సంపత్కరా
సుక్షేత్రంబుగ భూమినేలి సమహాసామ్రాజ్య ధీమండబల్
దాక్షిణ్యాగిరిపల్లి ధామవర సీతారామ సద్బ్రహ్మమా॥

86 పద్మంబుల్ [illegible] ప్రాపించెన్ [illegible]
[illegible] మోక్షసం
[illegible] సద్మ [illegible]
[illegible] బాగిరిపల్లి ధామవర సీతారామసద్బ్రహ్మమా॥

87. [illegible]
[illegible] సౌభాగ్యసం
[illegible]
[illegible] బాగిరిపల్లి ధామవర సీతారామ సద్బ్రహ్మమా॥

88. స్తోత్రంబుల్ పఠియించువారి ఫలమా పుణ్యాత్మ మీకోటిబల్
[illegible] సారూప్య సాయుజ్య సం
పత్తుల్ [illegible] సౌఖ్యము [illegible] జేయు [illegible]
[illegible] బాగిరిపల్లి ధామవర సీతారామ సద్బ్రహ్మమా॥

89. బ [illegible] వాసితనయ్య పద్యశతముల్ పాలించి తప్పొప్పు [illegible]
స్తోత్రంబుల్ పఠిశ జేయుము మహాపుణ్య ప్రభావాత్మ [illegible]
[illegible] రాజనామకుని మల్లో [illegible] కృపన్ దీర్చు మీ
[illegible] బాగిరిపల్లి ధామవర సీతారామ సద్బ్రహ్మమా॥

దేవేంద్రాద్యమరాళి గుండెదిగులుల్ దీరన్ కడంకన్ దశ
గ్రీవుం బట్టి శిరంబులున్ దునిమి సత్కీర్తిన్ ధరన్ పొందు సు
గ్రీవుండాదికపుల్ సురల్ మునివరుల్ కీర్తింప నీవున్ మహా
వైభవంబా గిరిపల్లి ధామవర సీతారామ సద్రస్వామీ

91. శ్రీసంపత్తులు గల్గజేయు శుభముల్ చేకూర్చు విజ్ఞానము
ల్లానంబొప్ప నొసర్చు సౌఖ్యకరమై లక్షింపు పుణ్యంబు లా
వాసంబొందగ నల్పి ముక్తిపదముల్ వర్తిల్లగా జేయు నీ
దాస్యంబా గిరిపల్లి ధామవర సీతారామ సద్రస్వామీ

92. దోసంబుల్ దొలగించి పుణ్యఫలముల్ తోడ్తో బ్రసాదించు బల్
సంసారార్ణవ ముత్తరించి సుఖముల్ స్వాధీనముల్ జేయు నా
నూనంబుల్ తొలగించి శాశ్వత మహానందాత్ములన్ జేయు నీ
దాస్యంబా గిరిపల్లి ధామవర సీతారామ సద్రస్వామీ!!

93. ఆద్యంతంబులు లేని నీదు మహిమం బాత్మన్ విలోకింపగా
సాధ్యంబౌనె విరించికైనను బిడౌజాచార్యుకైనన్ దయో
పాధ్యాత్ముండవు నీదు మూర్తి సదా భక్తౌఘముల్ బ్రోచుటల్
తథ్యంబా గిరిపల్లి ధామవర సీతారామ సద్రస్వామీ

94. సత్యంబున్ శమమున్ దమంబు దయయున్ సత్కారముల్ సల్పు బల్
సత్యాత్మున్ గని బ్రోతువయ్య కృప కౌసల్యాత్మజన్మా భువిన్
ప్రత్యక్షంబుగ గమ్యరూపకుడ విభక్తాళికెల్లప్పు ని
త్యత్వంబా గిరిపల్లి ధామవర సీతారామ సద్రస్వామీ

95. రక్షింపంగ సమస్త భక్తవర సత్ప్రార్థనావళిన్ బ్రేమతో
వీక్షింపంగ ప్రపన్న దాసవరులన్ వేదోక్త సత్కర్ములన్
శిక్షింపంగ దురోక్తి దుర్గుణుల దుశ్శీలాత్ములన్ బల్మితో
దక్షాత్మా గిరిపల్లి ధామవర సీతారామ సద్రస్వామీ!!

96. శ్రీరామా ఖరదూషణాది రిపులన్ శిక్షించి మౌనీంద్రులన్
గారామొప్పఁగ బ్రోచి శాంతినియతిన్ కాకాసురున్ గాచి బల్
మారీచున్ కడిమిన్ వధించి సురలన్ మన్నించినావయ్య స
త్కారుణ్యాగిరిపల్లి ధామవర సీతారామ సద్బ్రహ్మమా॥

97. నీరూపంబును నీయొయ్యారము లేరీన్ నీభావమున్ నీవియున్
నీరాజర్షము భావసంపద గనన్ నీశౌర్యమున్ తేజమున్
నీరమ్యాకృతి నీదయాలహరియున్ నేనెన్న శక్యంబె స
త్కారుణ్యాగిరిపల్లి ధామ వర సీతారామ సద్బ్రహ్మమా॥

98. నానాజన్మల దుష్టకర్మ ఫలముల్ నాకింపుగావించిన
న్నానంబొప్పఁగ నమ్మయాఖ్యుని కృపన్ మన్నించి రక్షించు మా
సీతాపంబు నుతించు నమ్మతమునన్ నిత్యోత్సవైశ్వర్య సం
ధానాత్మాగిరిపల్లి ధామవర సీతారామ సద్బ్రహ్మమా॥

99 పొన్నంచల్మయ నిన్ను నమ్మి భువి సంపూజ్యంబుగా దేవళం
బెన్నంగట్టగ జేసి నిన్ను నిలిపెన్ హే రామ సద్భక్తి సం
పన్నాత్ముల్ దయజూపి బ్రోవుము సదాభక్తానుసత్కల్ప సం
తాన్నంబాగిరిపల్లిధామవర సీతారామ సద్బ్రహ్మమా ॥

100 దేవేంద్రాద్యమరుల్ మునీంద్రులును నీదివ్యస్వరూపంబు నీ
తావుల్ కన్నుల చూడగోరి తపముల్ ధైర్యంబుతో జేసి స
ద్భావధ్యాన్నరతి ప్రమోదమునవిన్ భావించి గాంచెర్ మహా
దైవంబాగిరిపల్లి ధామవర సీతారామ సద్బ్రహ్మమా ॥

101 సంపన్నుండు దురాత్మమూర్ఖుడెపురుష్ సంసారముల్ నమ్మి నీ
పెంపున్ గన్గొనలేక మందమతి నీపేరెత్తకన్ దుఃఖమున్
బొంపిన్ ముక్తి నశించుచున్ తిరిగి యామూఢంబుగా పుట్టుచున్

కంపఁదగారిన కాక మోయనగ పెఁకంగారమౌచుండు వి
త్సంపన్నాగిరిపల్లిధామ వరసీతారామ సద్బ్రహ్మమా ॥
102 నీవేతల్లివి దండ్రివిన్ గురుఁడవున్ నీవేసబంధుండవున్
నీవేదాతవు నీతిబోధకుఁడవున్ నీవేమహాదైవమున్
నీవేతప్ప నితః పరుల్గలరె నేనిన్నున్ మదిన్ సమ్మతిన్
దైవాగ్రాగిరిపల్లి ధామవర సీతారామ సద్బ్రహ్మమా ॥

సంపూర్ణము.

శ్రీమద్గురు బ్రహ్మణేనమః.

చల్లగాలి వెంకటరాజయోగీంద్రులవారి ప్రణీతాన్నపూర్ణాష్టకము.

కాసికాకాశి కాకాసి కాకాశి కాకాసికాకాశికా అన్నపూర్ణాంభజే
అంబికాదంబికా కంబుకంధారికా అంబుజోద్భావికా ఆత్మసంరక్షికా
శాంభవీశాంభవీ చల్మయాత్మేశ్వరీ యోగిరీయోగిరీ యంబికాహాంభజే
సారసంలోచనీ సర్వభూతాత్మనీ కరవాక్సాక్షిణీ కీర్తిప్రఖ్యాతినీ
శాంభవీ శాంభవీ చల్మయాత్మేశ్వరీ యోగిరీ యోగిరీ యంబికాహాంభజే
ఆశపాశాంతకాయబ్ధి గంభీరికా హేశివాహేశివాదాసహృద్వాశికా
యోగిరీ యోగిరీ యంబికాహాంభజే శాంభవీశాంభవీ చల్మయాత్మేశ్వరీ
ఐంక్లీంక్లీంకరీ [illegible]కరీ హ్రీంకరీభాంకరీ శ్రీంకరీహ్లాంకరీ క్లాంకరీ
శాంకరీ [illegible]ంకరీ చల్మయాత్మేశ్వరీ యోగిరీయోగిరీ యంబికాహాంభజే॥
భోగిరా[illegible]షణీ భ[illegible] [illegible] [illegible]గ్రామధ్యస్థ[illegible] [illegible]
శాంకరీశాంకరీ చల్మ[illegible]త్మేశ్వరీ యోగిరీయోగిరీ యం[illegible]కాహాంభజే॥
శ్రీకరంబుగ చక్రమ[illegible] [illegible]
పాకశాసనుడాది దేవతాభక్తివర్యుల మూలమై
యేకబ్రహ్మము శివమైయుజగ[illegible] బ్రోచినదుర్గవే
ఆగమాంతర యోగిచిత్శివయోగిరి భ్రమరాంబికా॥
ఆధారాష్ట్రమునన్ వసించి వరుసన్ [illegible]నందభూశక్తివై
[illegible]స్వాధిష్ఠానముఖంబునందు కుదురై సర్వం[illegible]పుట్టించుచున్
సాక్షా వెంకటరాజయోగి కెరుకై చ[illegible]య్యను బ్రోవుచున్
ఆది[illegible] మూ[illegible]లకెల్ల మూలసిధ్ధివై యోగ్యైలదుర్గాం[illegible] కా
నాగిరంబులు గోత్రభూజము చంద్ర వహ్నులు శివమై
భో[illegible] యోగసిద్ధి పౌర్ణమాస్యయు పూర్ణచల్మయు నేలుటా
ఆగమాంతర యోగిచిత్శివ యోగిరీ భ్రమరాంబికా॥
వేగ వేంకటరాజ యోగివివేక హృత్పదవాసికా॥